# మన గొప్ప రాజైన యేసుకు లోబడుట

## విశ్వాసులమైన మనం యేసును ప్రేమస్తున్నాం గనుక ఆయన ఆజ్ఞలకు లోబడతాం

పిల్లలకు బోధించేవారు F3b పాఠం చదవాలి.

**ప్రార్థన :** యేసు ప్రభువా! నీవు మా కొరకు మరణించావు. పునరుత్థానుడవై తిరిగిలేచి మహిమలోకి ఆరోహణమయ్యావు. నేను మరియు నా సంఘం, నిన్ను ప్రేమిస్తున్నాము నీ ఆజ్ఞలకు లోబడడం ద్వారా ప్రేమతో నిన్ను సేవించడానికి సహాయం చేయి.

**1. విధేయతను బోధించడానికి ప్రార్థన మరియు దేవుని వాక్యంతో మిమ్ములను మీరు సిద్ధపర్చుకొండి.**

విధేయత మీ సంఘాన్ని బలపర్చి, హింసకలిగినా శ్రమలు వచ్చినా తిరస్కారమెదురైనా విశ్వాసులు స్థిరంగా నిలబడడానికి సహాయం చేస్తుందని స్తెఫను కథ ద్వారా నేర్చుకొండి. యేసు చేసిన వాటిని గూర్చి సాక్ష్యమిస్తూ ఆయన ఆజ్ఞలకు లోబడినందుకు హతసాక్షి అయిన మొదటి విశ్వాసి స్తెఫను (అ॥కా॥ 1:8)



**అపొస్తలుల కార్యములు 7:54–8:8లో** క్రింది విషయాలను కనుగొనండి.

- స్తెఫనును నింపిన దేవుని ఆశీర్వాదం.
- స్తెఫను చూడగలిగిన విషయాలు.
- స్తెఫను సాక్ష్యమిచ్చిన విషయాలు.
- స్తెఫను చేసిన ప్రార్థన.
- విశ్వాసులు తాము వెళ్ళిన చోటెల్లా చేసిన కార్యాలు.

**యోహాను 14:15–21లో** కనుగొనండి.

- విశ్వాసులు క్రీస్తు పట్ల తమకున్న ప్రేమను వ్యక్తపర్చవల్సిన విధానం.
- యేసు ఆజ్ఞలకు లోబడిన వారికి కలిగే ప్రయోజనాలు.

**హెబ్రీ 5:8–9లో** కనుగొనండి.

- యేసు తానే స్వయంగా లోబడడం ఎలా నేర్చుకొన్నాడు.
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే ప్రయోజనాలు.

**1 యోహాను 2:3–4లో** కనుగొనండి.

- మనం క్రీస్తును ఎరిగిన వారమని ఎలా నిర్ధారించుకోగలం.
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే లాభం.

**1 పేతురు 1:2లో** కనుగొనండి.


- దేవుడు తన స్వంత ప్రజలుగా ఉండడానికి మనలను ఎన్నుకొన్నాడని మనం కచ్చితంగా ఎలా చెప్పవచ్చు.
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే ప్రయోజనాలు.

**అపొస్తలుల కార్యములు 5:27-32లో** కనుగొనండి.

- వ్యతిరేకులైన అధికారులకు ఉన్నదున్నట్టుగా జవాబివ్వగల ధైర్యం మనకెలా వస్తుంది?
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే ప్రయోజనాలు.

**మత్తయి 28:16-20లో** కనుగొనండి.

- యేసు తన ఈ చివరి ఆజ్ఞను ఎంత అధికారంతో ఇచ్చాడు?
- ఇతరులు ఆయనకు శిష్యులుగా మారునట్లు మనం సహాయం చేయాలని యేసు మనకెలా ఆజ్ఞాపించాడు.
- ఇతరులను యేసు శిష్యులుగా మార్చిన వారికి కలిగే లాభాలు.



**1 పేతురు 1:13-22లో** కనుగొనండి.

- విధేయతగల క్రైస్తవులు ఈ లోకంలో తమ జీవితాలను ఎలా గడుపుతారు?
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే లాభాలు.

**ప్రకటన 14:12-13లో** కనుగొనండి.

- క్రైస్తవులు యేసుకు అంతం వరకు నమ్మకంగా ఎలా ఉండవచ్చు.
- యేసు ఆజ్ఞలకు లోబడే వారికి కలిగే ప్రయోజనాలు.

క్రింద ఎడమ వైపున ఇవ్వబడిన వాక్యభాగాలలో యెరూషలేంలోని తొలి విశ్వాసులు పాటించిన యేసు ఆజ్ఞలున్నాయి వాటిని కుడివైపున ఇవ్వబడిన వాటితో జతపర్చండి.

| | |
|---|---|
| **లూకా 22:19-20** | **ప్రేమగల సహవాసం** |
| **యోహాను 13:34** | **రొట్టె విరుచుట** |
| **లూకా 6:38** | **బాప్తీస్మమిచ్చుట** |
| **మత్తయి 28:19-20** | **యేసు నామంలో ప్రార్థించుట** |
| **యోహాను 16:24** | **ధారాళంగా ఇచ్చుట** |

**2. మీ జతపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన కార్యక్రమాల ప్రణాళిక తయారుచేసుకొండి.**

మీ సహవాసం యొక్క ప్రస్తుతావసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

- తమ విశ్వాసాన్ని బట్టి శ్రమపడుతున్న వారిని, జైలులో నిర్బంధించబడిన వారిని దర్శించండి. ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన వాక్యభాగాలతో వారిని ప్రోత్సహించండి.
- మిమ్మల్ని హింసించి శ్రమపెడుతున్న వారి కొరకు ప్రార్థించండి. వారిని దేవుడు ఆశీర్వదించాలనీ వారికి తన్నుతాను తెలియజేసుకోవాలనీ ఆయనను కోరండి.
- శ్రమలు, హింసలు కలిగినప్పుడు విశ్వాసులు ఏ విధంగా స్పందించారో వారు యేసుకు విధేయులై ఉండడానికి మీరే విధంగా బోధించాలో చర్చించండి. అందరూ కలిసి సమయం గడపండి, ప్రభువును ఆరాధించండి ఎప్పటికీ ఆయన కొరకు సమ్మకంగా నిలబడడానికి కావల్సిన బలం దయచేయమని దేవున్ని అడగండి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలసి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రస్తుత అవసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

స్తెఫెను హతసాక్షి అయిన సంఘటనను అ॥కా॥ 7:51–8:8 నుండి వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి.

పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన కొన్ని వాక్యభాగాలను సమీక్షించండి. వాటిలో మీరు కనుగొన్న సత్యాలను గూర్చి ప్రశ్నలడగండి. వారు కూడా మాట్లాడేలా ప్రోత్సహించండి. ఒకవేళ వారు సరియైన జవాబులు చెప్పకపోతే మీరు చెప్పండి.

పోయిన నెలలో యేసు ఆజ్ఞకు లోబడడంవల్ల వారు పొందిన ఆశీర్వాదాలను గూర్చి సాక్ష్యమివ్వమని విశ్వాసులను అడగండి.

పిల్లలు తాము సిద్ధం చేసుకొన్న నాటికను లేదా ఇతర అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** ఆచరించక ముందు ప్రకటన 19:5–10 నుండి గొర్రెపిల్ల వివాహ విందును గూర్చి చదవండి. యేసు ఈ లోకానికి తిరిగి వచ్చినప్పుడు మనం ఆయనతోపాటు పాల్గొనబోయే గొప్ప విందు కొరకు ఎదురు చూడడానికి ప్రభురాత్రి భోజనం సహాయం చేస్తుందని వివరించండి.



అందరూ చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి, ఒకరితో ఒకరు మాట్లాడుకొని ఒకరి అవసరాలనొకరు, ఒకరి బాధలనొకరు తెలుసుకొని ఒకరికొరకొకరు ప్రార్థించాలి. యేసుకు విధేయులుగా ఉండి, విశ్వాసుల కొరకు, శత్రువుల కొరకు మరియు హింసించే వారి కొరకు ప్రార్థించేవారుగా ఉండాలని దేవున్ని కోరండి.

అందరూ కలిసి **రోమా 6:17–18** కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net